పోలీస్ అమరుల త్యాగాలపై ఓపెన్ హౌస్ నిర్వహణ : ఎస్సై అప్పలసూరి

విశాలాంధ్ర-జీకే వీధి : మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటుచేసిన ఓపెన్ హౌస్ కార్యక్రమానికి పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ పోలీసుల విధినిర్వహణలో వాడే ఆయుధాలు, ఇతర పరికరాలు గూర్చి విద్యార్థులకు తెలియపరచడం ఎంతో అవసరమని జీ.కే వీధి ఎస్సై అప్పలసూరి అన్నారు. పోలీసుల విధినిర్వహణలో వారి కష్టాన్ని, శ్రమని అర్థం చేసుకొని వారి నుండి స్ఫూర్తిని పొంది, భవిష్యత్తులో పోలీసులకు అన్నిరకాలుగా సహాయ సహకారాలు అందించి, పోలీసు శాఖ ప్రజల సేవకై ఉన్నదనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. పోలీసు విధుల్లో చేరేందుకు ఆసక్తి చూపించాలనే ఉద్దేశంతో ఓపెన్ హౌస్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ వారోత్సవాల్లో సమాజ భద్రత, దేశ రక్షణకు విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలను స్మరించుకుంటూ వివిధ కార్యక్రమాలైన వ్యాసరచన, వక్తృత్వ పరీక్ష పోటీలను విద్యార్థులకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గూడెం కొత్త వీధి ఈఎంఆర్ పాఠశాల, ఏపీఆర్ కాలేజీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్మీ మాజీ సైనికుడు పాంగి మల్లన్న మృతి తీరని లోటు

అరకు ఎమ్మెల్యే రేగం మత్యలింగం

విశాలాంధ్ర-దుంబ్రిగుడ : ఆర్మీ మాజీ అధికారి మల్లన్న మృతి తీరని లోటునని అరకు ఎమ్మెల్యే రెగం.మాత్యలిగం చెప్పారు. మండలంలోని అరమ పంచాయితీ నందివలస గ్రామంలో ఆర్మీ ఎక్స్ సర్వీస్మెన్ పాంగి.మల్లన్న మృతి చెందడాన్ని విషయాన్ని తెలుసుకున్న అరకు ఎమ్మెల్యే రేగం.మత్యలింగం ఆదివారం వారి స్వగ్రామనికి వెళ్లి మల్లన్న పాడే మోస్తు కన్నీటి పర్వం అయ్యారు. ఈందర్భంగా వారి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శించి ఓదార్చరు. మృతికి గల కారణలను కుటుంబీకులను అడిగి తెలుసు కున్నారు. ఎమ్మెల్యే వెంట కితలంగి సర్పంచ్ వి.సుబ్బారావు, అరకులోయ పద్మాపురం సర్పంచ్ పెట్టెలి. సుస్మిత, సోషల్ మీడియా కన్వీనర్ నరసింహ రావు, తదితరులు పాల్గొన్నారు.

దుంబ్రిగూడలో భారీ వర్షం

విశాలాంధ్ర-దుంబ్రిగూడ : మండల కేంద్రంలో ఆదివారం సాయంత్రం నాలుగున్నర గంటల సమయంలో భారీ వర్షం కురిసింది. దీంతో ఒక్కసారిగా మండల ప్రజల రాకపోకలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. ఆదివారం కావడంతో స్థానిక చాపురాయి జల విహారిలో విచ్చేసే పర్యాటకులు వర్షం కారణంగా పలు రకాలుగా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. అలాగే మండల కేంద్రంలో గల పలు వాగులు వంకలు ఉప్పొంగి ప్రవేశిస్తున్నాయి. దీంతో మండల ప్రజలు రాకపోకలు స్తంభించుకుపోయాయి. ఏదేమైనప్పటికీ దిలసరి కూలీలకు పూర్తిస్థాయిలో కూలి అందక ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

అసంపూర్తిగా మాలివలస పాఠశాల భవనం

విశాలాంధ్ర-దుంబ్రిగుడ : మండలంలో సోవ్వ పంచాయతీ పరిధిలోనున్న మాలివలస పాఠశాల భవనం శిధిలావస్థలో ఉండడంతో ఆ పాఠశాలలో చదివే విద్యార్థులు ఏక్షణాల్లోనైన భవనం కూలిపోతుందోననే భయంతో బిక్కుబిక్కుమంటూ విద్యనభ్యసిస్తున్నారు. పాఠశాల భవనం మంజూరైనప్ప టికీ భవనం నిర్మాణం చేసి తలుపులు కిటికీలు బిగించకుండా అసంపూర్తిగా వదిలేశారు. వంటశాల కూడా గోడలకు ప్లాస్టిక్ చేసి తలుపులు కిటికీలు బిగించకుండా అసంపూర్తిగా వదిలేసి ఉన్నారు. దీంతో భవనం మంజూరైన ఫలితం లేకుండా పోతుందని విద్యార్థులు తల్లిదండ్రులు వాపోతున్నారు. ఆ పాఠశాలలు సుమారు 30 మంది విద్యార్థులు విద్యలభ్యసిస్తున్నారు. భవనం పూర్తి కాకపోవడంతో శిథిలావస్థ భవనంలో తరగతుల నిర్వహణ కొనసాగిస్తున్నారు. ఆ భవనం స్లాబ్ పై పెచ్చులు, గోడలు పై పెచ్చులు ఊడి కింద పడుతున్నాయి. వర్షాకాలంలో స్లాబ్ పైనుంచి వర్షపు నీరు తరగతి గదిలోపల కారుతుండడంతో విద్యార్థులు పలు ఇబ్బందులు పడుతున్నారు. అసంపూర్తిగా ఉన్న భవనం పూర్తి చేయాలని పలుమార్లు సంబంధిత అధికారులకు ఆ గ్రామస్తులు విన్నవించిన ఫలితం లేకుండా పోతుందని ఆ గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు విలేకరుల వద్ద ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే సంబంధిత ఉన్నత స్థాయి అధికారులు స్పందించి అసంపూర్తిగా ఉన్న పాఠశాల భవనం బోజన శాల భవనాన్ని పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆ గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

108 అంబులెన్స్‌లో గర్భిణీ ప్రసవం... తల్లీ, బిడ్డ క్షేమం

విశాలాంధ్ర-అనంతగిరి : మండలంలోని కొత్తురు పంచాయతీ గ్రామనికి చెందిన వంతల.వనజా 37 సం. 108 అంబులెన్స్ లో డెలవరి అయింది. అయితే ఆదివారం ఉదయం వనజా అనె గర్భిణి పురటి నొప్పులతో బాధపడుతూ ఉండగా కుటుంబ సభ్యులు అంబులెన్స్ ఆశ్రయించగా వైద్యం నిమ్మితం 108 సిబ్బంది సకాలంలో కొత్తూరు చేరుకొని గర్భిణీని ఎస్ కోట కొట ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా కాశీపట్నం మార్గ మద్యలో కాశీపట్నం దగ్గరలో ఉదయం 8 .37 కు డెలవరి అయినట్లు అంబులెన్స్ సిబ్బంది జి.మౌనిక. పైలెట్ మూర్తి లు పేర్కొన్నారు.తల్లి. బిడ్డ క్షేమంగా ఉన్న రని అనంతరం మెరుగైన వైద్యం కోసం ఎస్ కొట ఏరీయా ఆసుపత్రికి తరలించామన్నారు తెలిపారు.

విద్యార్థి కుటుంబాన్ని ఆదుకుంటాం

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : గిరిజన విద్యార్థి కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకుంటామని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి వి. అభిషేక్ పేర్కొన్నారు. పలు అనారోగ్యంతో వైద్య సేవలో పొందుతూ మృతి చెందిన అరకు వ్యాలీ గురుకుల (పి.వి.టి) పాఠశాల విద్యార్థి బద్నాయిని ప్రవీణ్ కుమార్ మృతదేహానికి కే జి హెచ్ లో ఆదివారం పోస్టుమార్టం పూర్తి చేశారు. అనంతరం మృత దేహాన్ని తల్లిదండ్రులకు అప్పగించి ముంచంగి పుట్టు మండలం మాకవరం పంచాయతీ పొల్లి పుట్టు గ్రామానికి అంబులెన్సులో తరలించారు. జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి అదేశాల మేరకు గిరిజన సంక్షేమ శాఖ ఇన్చార్జి సంచాలకులు ఎల్. రజిని శనివారం రాత్రి కేజీహెచ్ ను సందర్శించి విద్యార్థి తల్లిదండ్రులను ఓదార్చారు. పోస్టుమార్టం నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. పోస్టుమార్టం ప్రక్రియ పూర్తయ్యే వరకు అక్కడే ఉప సంచాలకులు అక్కడే ఉండి మృతదేహం తరలింపు ఏర్పాట్లు చేశారు. ఇటువంటి సంఘటన ఆశ్రమ పాఠశాలలు, గురుకులాల్లో పునరావృతం కాకుండా ఉపాధ్యాయులకు కౌన్సిలింగ్ ఇస్తామని అధికారులు వెల్లడించారు. ప్రవీణ్ కుమార్ మృతికి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేశారు.

దీపావళి పండగ నుండి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం

విశాలాంధ్ర-జీకే వీధి : రాష్ట్రంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం దీపావళి కానుకగా రాష్ట్రంలో ఉన్న పేద మధ్య తరగతి కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండి గ్యాస్ కనెక్షన్ దీపం పథకం ఉన్నటువంటి కుటుంబాలకు సూపర్ సిక్స్ పథకంలో భాగంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ప్రభుత్వం ఉచితంగా ఇవ్వనుందనీ మండల టిడిపి తెలుగు యువత అధ్యక్షులు ముర్ల కోటేశ్వరరావు అన్నారు.గ్యాస్ కనెక్షన్ ఉన్నటువంటి వినియోగదారులు జీ.కే వీధిలో ఉన్నటువంటి గ్యాస్ కార్యాలయానికి దగ్గరకు వెళ్లి ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని, గ్యాస్ బుకింగ్లు చేసుకోవాలని ఆయన అన్నారు.

‘ఉల్లాస్’ కార్యక్రమంపై సమావేశం

మండలానికి 400 మంది క్రీడాకారులు ఎంపిక

విశాలాంధ్ర-అనంతగిరి : క్రీడాకారుల నైపుణ్యం వెలుగ తీసి సత్తా చూపేందుకు త్వరలో ఉల్లాస్ అనే కార్యక్రమం మొదలవుతుందని అనంతగిరి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏవివి కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమం కొరకు మండలంలో ఐసిడిఎస్, వెలుగు, వెలుగు క్లస్టర్ కో ఆర్డినేటర్లతో ప్రత్యేక సమావేశం శనివారం నాడు నిర్వహించినట్లు తెలిపారు. ఉల్లాస్ (అండర్ స్టాండింగ్ ఆఫ్ లైఫ్ లాంగ్ లెర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ) అనే కార్యక్రమం కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో అమలు చేసేందుకు మండల వివిధ శాఖల అధికారులతో కోఆర్డినేట్ చేసుకొని ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మండలానికి సుమారు 400 మందిని గుర్తించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు. ఈ ఉల్లాస్ పథకం ఐదు భాగాలుగా విభజించిన నట్లు తెలిపారు. మొదటిది ప్రాథమిక అక్షరాస్యత మరియు సంఖ్యాశాస్త్రం, రెండవది జీవన నైపుణ్యం, మూడవదే వృత్తి నైపుణ్యాలు, నాలుగోవది ప్రాథమిక విద్య, ఐదవది నిరంతర విద్య వంటి కార్యక్రమాలపై ముందుకెళ్తామని చెప్పారు. ప్రతి పంచాయతీకి 20 మందిని గుర్తించి మండలానికి ఇచ్చిన లక్ష్యాన్ని చేరుకుంటామన్నారు. ముఖ్యంగా వెలుగు డిపార్ట్మెంట్ ముఖ్య భూమిక పోషిస్తుందని తెలిపారు. వీరిని గుర్తించిన అనంతరం వాలంటీర్ ద్వారా అభ్యాసకులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

మురుగు కాలువలలో వేసిన మట్టిని తొలగించి పంచాయతీ పాలకవర్గానికి సహకరించండి

సర్పంచ్ పుష్పలత

విశాలాంధ్ర-చింతపల్లి : సిమెంటు రహదారులపై మురుగునీరు ప్రవహించేందుకు బాధ్యులైన వారిపై పంచాయతీ పరంగా చర్యలు తీసుకుంటామని స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత అన్నారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ కొంతమంది వ్యక్తులు వారి అవసరార్థమై మురుగు కాలువలలో రాళ్లు, మట్టి వేసి ఆ తరువాత వాటిని తొలగించక పోవడం వలన పలు వీధులలోని సిమెంటు రహదారిపై మురుగునీరు పారుతుందని తమ దృష్టికి వచ్చిందన్నారు. ఇటువంటి సమస్యల పరిష్కారానికి పంచాయతీ పాలకవర్గం శ్రీకారం చుట్టిందన్నారు. ఈ విధంగా మురుగు కాలువలు మూసుకుపోవడానికి కారణమైన వ్యక్తులు మురుగు కాలువలలో వేసిన మట్టి, రాళ్లను తొలగించి పంచాయతీ పాలకవర్గానికి సహకరించాలని, లేనిపక్షంలో అటువంటి వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇదే క్రమంలో మండల కేంద్రంలో విచ్చలవిడిగా తిరుగుతున్న పందులను, పశువులను సంబంధిత యజమానులు రహదారులపై తిరగకుండా సంరక్షించుకోవాలని సూచించారు. పశువులను, పందులను రహదారులపై విచ్చలవిడిగా విడిచిపెట్టి ప్రమాదాలకు కారణం కావద్దని, ఆ విధంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు విచ్చలవిడిగా తిరిగే పశువులను గో శాలలకు తరలించడం జరుగుతుందని ఆమె తెలిపారు.

మినుములూరు పీహెచ్సీ సందర్శన

విశాలాంధ్ర-పాడేరు : విశాఖపట్నం జోనల్ మలేరియా అధికారిణి డా.వి.శాంతిప్రభ పి.హెచ్.సి మినుములూరు ఆకస్మికంగా సందర్శించడం జరిగిందని వైద్యాధికారిణి డా. సాయి శ్రీ తెలియజేసారు. ఇటీవల పి.హెచ్.సి పరిధిలో నమోదైన మలేరియా కేసులపై ఆరాతీశారు. వారికి అందించిన చికత్సలగూర్చి అడిగి తెలుసు కున్నారు అందుబాటులో ఉన్న మలేరియా మందులను పరిశీలించారు. గ్రామాలలో నమోదైన మలేరియా కేసుల గూర్చి, మలేరియా, డెంగ్యూ వ్యాధి అదుపునకు తీసుకున్న చర్యలపై .జిల్లా మలేరియా అధికారి కార్యాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గిరిజన ఆశ్రమ పాఠశాల (బాలికలు) కందమామడి స్కూల్ ను సందర్శించారు ఇటీవల నమోదైన మలేరియా కేసులను పరిశీలించడం జరిగింది. సిక్ రూమ్ ను తనిఖీ చేశారు. జ్వర లక్షణాలు గల విద్యార్థిని విద్యార్థులకు సకాలంలో గుర్తించి వైద్య పరీక్షలు జరిపి మందులను అందించాలని తెలిపారు. దోమతెరల వినియోగంపై, అవగాహన కలిపించారు. మాస్ రక్త పూతలు సేకరించి ల్యాబ్ పంపించి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని పి.హే.చ్ వైద్యాధికారిణి ఆదేశించడంతో సిబ్బంది 4 టీమ్స్ గా ఏర్పడి స్కూల్‌లో గల 310 మంది విద్యార్థినులకు మాస్ రక్త పూతలు సేకరించి మలేరియా నిర్ధారణ కొరకు ల్యాబ్ కు పంపించడం జరిగిందని తెలియజేసారు. ఈ కార్యాక్రమంలో పి.హెచ్.సి మినుములూరు వైద్యాధికారిణి డా. సాయిశ్రీ, అసిస్టెంట్ మలేరియా అధికారి శేషయ్య కన్సల్టెంట్ శ్రీనివార్, ఆరోగ్య విస్తరణ అధికారి గుల్లేలి సింహాద్రి, సబ్ యూనిట్ అధికారి ధనుంజయ్, పి.హెచ్.సి సిబ్బంది పాల్గొన్నారు.

ఈనెల 14న అన్ని పాఠశాలల్లో మెగా పేరెంట్-టీచర్స్ మీట్

పండుగ వాతావరణంలో సమావేశాలు జరగాలి : కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్

విశాలాంధ్ర-పార్వతీపురం : జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో వచ్చేనెల 14న మెగా ఉపాధ్యాయుల-తల్లితండ్రుల సమావేశాలను పండుగ వాతావరణం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని అన్నారు. ఆదివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ నవంబరు 14 బాలల దినోత్సవం రోజున మెగా పేరెంట్-టీచర్స్ సమావేశాలు జిల్లాలోని ప్రతి పాఠశాలలో చేపట్టాలని అన్నారు. ఒక పండుగ వాతావరణంలో పేరెంట్-టీచర్స్ సమావేశాలను జరగాలని తెలిపారు.ప్రభుత్వ బడులను బలోపేతం చేయడం, మెరుగైన ఫలితాలు సాధించడం, పాఠశాల అభివృద్ధి కోసం సరికొత్త ఆలోచనలు చేయడం దీని ముఖ్య ఉద్దేశ్యమని చెప్పారు. సమావేశాల్లో విద్య, క్రీడలు, న్యూట్రీ గార్డెన్, మై స్కూల్- మై ప్రైడ్ వంటి అంశాలపై చర్చించి విద్యార్థులకు, తల్లితండ్రులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. 10వ తరగతి ఫలితాల్లో గత రెండేళ్లుగా రాష్ట్రంలోనే జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపారని, ఇందుకు కృషి చేసిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. ఇదేస్ఫూర్తితో ఈ ఏడాది కూడా జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని ఆకాంక్షించారు. ఇందుకు ఈ సమావేశాలు దోహదపడ తాయని కలెక్టర్ పేర్కొన్నారు. మై స్కూల్-మై ప్రైడ్ ఇప్పటికే జిల్లాలో కొనసాగు తుందని అన్నారు. ఈకార్యక్రమం ద్వారా ప్రతి జిల్లా అధికారి ఒక పాఠశాలను దత్తత తీసుకోవడం జరిగిందని చెప్పారు. ప్రతి నెలలో రెండు సార్లు అధికారులు పాఠశాలలకు వెళ్లి 10వ తరగతిలో విద్యార్థులు మంచి ఫలితాలు సాదించేలా చేయడం, ఉన్నత ఉద్యోగవకాశాలపై అవగాహన కల్పిస్తారని అన్నారు.విద్యార్థులు మంచి విద్యను అభ్యశించాలంటే పోషక విలువలతో కూడిన నాణ్యమైన ఆహారం అవసరమన్నారు. అందుకే ప్రతి పాఠశాలలో న్యూట్రీ గార్డెన్స్ పేరిట పోషక విలువలు కలిగిన ఆకుకూరలు పండించడంతో పాటు విద్యార్థులు తీసుకునే ఆహారంలో వాటిని వినియోగించడం జరుగు తుందని అన్నారు. పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవడం వలన కలిగే లాభాలను విద్యార్థులకు తెలియ జేయడం, న్యూట్రి గార్డెన్స్ పట్ల ఈసమావేశాల్లో విద్యార్థులకు, తల్లితండ్రులకు అవగాహన కల్పించడం, చిత్ర లేఖనం ద్వారా న్యూట్రి గార్డెన్స్‌ను ప్రోత్సహించాలని చెప్పారు. విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలపట్ల ఆసక్తి పెరిగేలా అవగాహన కల్పించాలని అన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసం, ఆరోగ్యం లభిస్తుందని అన్నారు. విద్యార్థులు క్రీడల్లో మెగా ఈవెంట్స్‌ను ఉపయోగించుకోవాలని, ఆ దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో ప్రధాన, వ్యాయామ ఉపాధ్యాయులు, ఇతర ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ టిపిఓపై చర్యలేవి?

శాసనసభ్యుని ఆదేశాలు బేఖాతరు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: స్థానిక మున్సిపాలిటీలో పట్టణ ప్రణాళిక విభాగ అధికారిగా పనిచేసి అక్రమాలకు పాల్పడ్డారన్న వార్తలు పలు పత్రికల్లో ప్రచురితమైన సందర్భాలలో తన పలుకుబడిని ఉపయోగించి బదిలీపై విశాఖ నగర కార్పొరేషన్ కు వెళ్లిపోయిన టిపిఓ పై అధికారుల చర్యలు శూన్యమని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. వివరాలలోకి వెళితే ఈ మున్సిపల్ కార్యాలయంలో విధులు నిర్వహించిన టిపిఓ పల్లేడ.కనకారావు గతంలో పలు గృహ నిర్మాణాలలో మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు ఇప్పించేందుకు ప్రజల వద్ద అక్రమంగా నగదు వసూలు చేసి మున్సిపాలిటీకి రావలసిన ఆదాయాన్ని నష్టపరిచారన్న ఆరోపణలు బయటికి పొక్కడంతో ఈ విషయాలు పలు పత్రికలలో ప్రచురితమైన విషయం పట్టణ ప్రజలకు తెలిసిందే. పత్రికలలో ప్రచురితమైన కథనాలపై సంక్షిప్త సమాచారం రెండు దినములలోగా కార్యాలయానికి అందచేయాలని అప్పటి కమీషనర్ కోన శ్రీనివాస్ మున్సిపాలిటీలోని 15 సచివాలయాల పరిధిలో విధులు నిర్వహిస్తున్న ప్రణాళిక విభాగ కార్యదర్శులకు సెప్టెంబర్ 18వ తేదీన అర్జెంట్ సర్కులర్ జారీ చేసినప్పటికీ ఈ సర్క్యులర్ పై నేటికీ పూర్తి సమాచారం అందిన దాఖలాలు లేవు. ఇదిలా ఉండగా స్థానిక శాసనసభ్యులు బోనెల. విజయచంద్ర పేరును కూడా మున్సిపాలిటీలోని పలు గృహ యజమానుల వద్ద చెప్పి ఈ అధికారి బహిరంగంగా నగదు వసూలు చేశాడన్న విషయం కూడా పట్టణ ప్రజలతో పాటు శాసనసభ్యులు దృష్టికి రావటం జరిగిందన్న విషయం పట్టణంలో జోరుగా ప్రచారం జరిగింది.ఈ విషయంపై శాసనసభ్యులు స్పందిస్తూ మున్సిపాలిటీలో ఈ అధికారి పెట్టిన ఇబ్బందులకు లోనై ముడుపులు చెల్లించిన వారు ఎవరైనా స్వచ్ఛందంగా తన ముందుకు వచ్చి తెలియజేస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్వయంగా ఒక వీడియోను అక్టోబర్ 3వ తేదీన విడుదల చేశారు.అదే రోజు మున్సిపల్ కమిషనర్‌ను టిపిఓ చేసిన అక్రమాలపై గెజిటెడ్ అధికారిని ఎంక్వైరీకి వేసి రిపోర్టు అందజేయాలని ఆదేశాలు జారీ చేయడంతో అప్పటి కమీషనర్ కోన శ్రీనివాస్ ఈ కార్యాలయంలో మున్సిపల్ డిప్యూటీ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్న పెదిరెడ్ల.కిరణ్ కుమార్ ను ఎంక్వయిరీ అధికారిగా నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ ఎంక్వైరీ అధికారితో పాటు కమిషనర్ కూడా బదిలీపై వెళ్లిపోయారే తప్ప చర్యలు శూన్యం. సాక్షాత్తు స్థానిక శాసనసభ్యుని ఆదేశాలకు కూడా ఈ అధికారులు,పట్టణ ప్రణాళిక విభాగ కార్యదర్శులు కనీస విలువ ఇవ్వలేదన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఈ విషయంపై శాసనసభ్యులు తాత్సారం వహించారన్న అనుమానాలు కూడా పలువురిలో నెలకొన్నాయి. ఇప్పటికైనా ఈవిషయంపై శాసనసభ్యులు స్పందించి వారి ఆదేశాలకు విలువలు ఇవ్వని అధికారులు సైతం నిలదీసి అక్రమాలకు పాల్పడి మున్సిపల్ ఆదాయానికి గండి కొట్టించిన టిపిఓపై చర్యలకు సిఫార్సు చేసి ప్రజా మన్ననలు పొందాలని పలు ప్రజా సంఘ నాయకులు కోరుతున్నారు.

తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం : గ్రామీణ స్థాయిలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి, ప్రతి నాయకుడు కార్యకర్త కృషి చేయాలని కురుపం నియోజకవర్గం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్ర దేవ్, మండల కన్వీనర్ పాడి సుదర్శన దొర పిలుపునిచ్చారు. కురుపం నియోజకవర్గం గుమ్మ లక్ష్మీపురం మండలం రాయగడ జమ్మూ గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు పాడి సుదర్శన్ దొర ఆధ్వర్యంలో జరిగిన తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కురుపాం శాసనసభ సభ్యురాలు జగదీశ్వరి, రాష్ట్ర కార్యదర్శి వైరు చర్ల వీరేష్ చంద్ర దేవ్, పార్టీ నేతలు, కార్యకర్తలు , అభిమానులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యత్వ నమోదుతో పాటుగా వినతులను కూడా స్వీకరించడం జరిగింది.

రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ సీఎం రమేష్‌ను కలిసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పార్వతీపురం: పార్వతీపురం ఎమ్మెల్యే విజయ్ చంద్ర విశాఖపట్నంలో రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ సీఎం రమేష్‌ని మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్ప గుచ్చం అందించి శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం సెంట్రల్ రైల్వే మినిస్టర్ రామ్మోహన్ నాయుడు ,గంటా శ్రీనివాసరావులను కలిశారు. నియోజవర్గం పరిస్థితి తదితర విషయాలను మంత్రికి వివరించారు.

నూతన విద్యాశాఖ అధికారికి అభినందనలు



విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం మన్యం జిల్లా నూతన విద్యాశాఖ అధికారి నల్ల తిరుపతినాయుడును జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి ఎం. మురళీకృష్ణ జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు మంతిని వాసుదేవరావునాయుడు, కార్యవర్గ సభ్యులు ఎన్. జాకబ్, దయానంద్, బి. చిట్టిబాబు తదితరులు కలసి అభినందనలు తెలిపారు. జిల్లాను క్రీడా రంగంలో ప్రగతి పథంలో నడుపుటకు కృషి చేయాలని డిఇఓ తిరుపతి నాయుడు వారిని కోరారు.

104 ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: 104 ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేయాలని 104 ఎంప్లాయిస్ యూనియన్ పార్వతీపురం మండల అధ్యక్షులు డి ఆనంద్ డిమాండ్ చేశారు. ఆదివారం సమస్యల పరిష్కారానికై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి యమ్మలమన్మధరావు, 104 ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి ప్రసాద్ మాట్లాడుతూ 104 సేవలను ప్రభుత్వమే నేరుగా నిర్వహించాలని 104 లో పనిచేస్తున్న ఉద్యోగస్తులకు భద్రత కల్పించాలని జీవో నెంబర్ 44 59 ప్రకారం ఈఎస్ఐ, పిఎఫ్ అమలుచేయాలని యాజమాన్యం చెల్లించవలసిన కంట్రిబ్యూషన్ అరవింద్ యాజమాన్యం ఇవ్వాలని డీఈవోలకు వెయిటేజ్ మార్కులు కలపాలని ప్రభుత్వ నియమకాలలో ప్రాధాన్యతకల్పించాలని ఇంక్రిమెంట్ చెల్లించాలని సెల్ బిల్లులు వాహనాలు మెంటెనెన్స్ టిఏ, డిఏ,లు చెల్లించాలని ఇతర సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో 104 ఉద్యోగస్తులు వర్కింగ్ ప్రెసిడెంట్ స్వామి నాయుడు, ఉపాధ్యక్షులు కాశి, జగదీష్, సిఐటియు కోశాధికారి గొర్లి వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

నేడు సీతంపేటలో పిజిఆర్ఎస్

విశాలాంధ్ర-సీతంపేట : ఐటిడిఏలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని సీతంపేటలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన జారీ చేశారు. సీతంపేట ఐటిడిఏ ఎస్ ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రజలు తమ ఆర్జీలను ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సమర్పించవచ్చని ఆయన అన్నారు. జిల్లా అధికారులు అందరూ పిజిఆర్ఎస్‌కు సీతంపేటలో హాజరుకావాలని ఆయన ఆదేశించారు.

రక్తదానం చేయండి - నిండు జీవితాన్ని కాపాడండి : ఎస్పీ మాధవ్‌రెడ్డి

విశాలాంధ్ర-పార్వతీపురం : పోలీస్ అమరవీరులు సంస్మరణ వారోత్సవాలలోభాగంగా నేడు “మేము సైతం” రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు పార్వతీపురం మన్యం జిల్లా, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎస్.వి.మాధవరెడ్డి తెలిపారు. చాకలి బెలగాంలోని సాయిబాబా కోవెల దగ్గరలో మెగా రక్తదాన శిబిరం జరుపబడునని తెలిపారు. పార్వతీపురం మన్యం జిల్లాలోని పోలిస్ సిబ్బందితో పాటు యువత, స్వచ్ఛంద సంస్థలు, రక్తదాతలు స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేసి ప్రాణాపాయ స్థితిలో ఆపదలో ఉన్న మరో నలుగురు ప్రాణాలు కాపాడాలని ఆయన కోరారు. రక్తదానం కార్యక్రమాన్ని చేపట్టి పార్వతీపురం మన్యం జిల్లాలోని రక్తం కొరతని అదిగమించుదామని తెలిపారు.

జోగంపేటలో ఘనంగా జనసేన జెండా ఆవిష్కరణ

విశాలాంధ్ర-సీతానగరం : వాట్సాప్‌లో, ఫేస్ బుక్‌లో, ప్రసారసాధనాల్లో కాకుండా క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి జనసేన నాయకులు, సైనికులు, వీరమహిళలు కృషిచేయాలని రాష్ట్ర జనసేన ప్రధాన కార్యదర్శి, పదవీ విరమణ చేసిన ఐఏఎస్ అధికారి, రాష్ట్ర ఎంఎస్ఎంఈ అభివృద్ధి చైర్మన్ తమ్మిరెడ్డి శివశంకర్ పిలుపునిచ్చారు. ఆదివారం నాడు పార్వతీపురం మన్యం జిల్లాలో సీతానగరం మండలంలోని జోగంపేట గ్రామంలో జనసేన జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఆయన చేతుల మీదగా నిర్వహించారు. మండలంలోని చినబోగిలి కూదలి నుండి జోగంపేట వరకు ద్విచక్ర వాహనాల ర్యాలీతో ఆయనకు ఘన స్వాగతం పలికి తీసుకొని వచ్చారు. ఆయనకు జనసేన సైనికులు, వీర మహిళలు, నాయకులు ఘనస్వాగతం పలికారు. జోగంపేట గ్రామంలో కళ్యం పూడి సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంకు జిల్లాసమన్వయకర్త ఆదారు మోహనరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా శివశంకర్ మాట్లాడుతూ ఇంతటి కార్యక్రమాన్ని దిగ్విజయంగా ఏర్పాటుచేసి నిర్వహించిన జోగంపేట జనసేన యువతకు అభినందనలు తెలియజేశారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా పవన్ కళ్యాణ్ గ్రామాల బలోపేతానికి నిర్వహిస్తున్న పల్లె పండుగ తదితర కార్యక్రమాలు గూర్చి వివరించారు. ఆశయాలతో జనసేన సైనికులు పనిచేయాలన్నారు. ఈకార్యక్రమంలో పార్వతీపురం నియోజకవర్గం సమన్వయకర్త ఆదారు మోహనరావు, గజపతినగరం సమన్వయకర్త మర్రాపు సురేష్, జనసేనలో వివిధ క్యాడర్ నాయకులు ఈదల సతీష్ కుమార్, కోట్ల కృష్ణ, పైలా సత్యనారాయణ, పోల రాజేంద్ర, పెంట తిరుపతిరావు, రామకృష్ణ, తీళ్ళ రామకృష్ణ, అల్లు రమేష్, మండల పార్టీ అధ్యక్షుడు పాటి శ్రీనివాసరావు, దంతులూరు రాజు, రెడ్డి కరుణ, జయకృష్ణతో పాటు జోగంపేట గ్రామానికి చెందిన బొమ్మి శ్రీనివాసరావు, బొమ్మి నాయిని లక్ష్మణరావు, పోల వెంకటనాయుడు, చంద్రకళ కళ్యంపూడి సత్యనారాయణ, కల్యం పూడి ధనంజయ , ఉద్దవోలు ప్రకాష్, కర్రి నరేష్, కె.సుబ్బి నాయుడు, దత్తి శరత్ కుమార్, అర్నిపల్లి సుధాకర్, పోల సతీష్‌రెడ్డి మణికంత, మురలీ, జక్కు చంద్రశేఖర్, గణేష్, వరుణ్, జక్కు శరత్ కుమార్, మర్రాపు రామకృష్ణ, మురళి, చుక్క తవిటి నాయుడు, జక్కు గణేష్, పైల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. నియోజకవర్గంలోని పెదంకలం, తుమరాడ, వంతరాం, వల్లర గుడబ గ్రామానికి చెందిన పలువురు జనసేనలో చేరారు. జనసేన కార్యక్రమంలో ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా, కార్యక్రమం సజావుగా కొనసాగిందేకు ఇంచార్జి ఎస్సై సింహాచలం ఏఎస్సైలు లంక శ్రీనివాసరావు, లక్ష్మణరావు పోలీస్ సిబ్బంది దగ్గరుండి కార్యక్రమం ప్రశాంతంగా జరిగేందుకు సహకరించారు.

గుడుంబా స్థావరాలపై పోలీసులు దాడి : 10 వేల లీటర్ల ఊట ధ్వంసం

విశాలాంధ్ర-ఎటపాక : ఆదివారం ఎస్పీ ఆదేశాల మేరకు ఏఎస్పీ టీమ్ తో సీఐ కన్నప్ప రాజు ఆధ్వర్యంలో గుడుంబా స్థావరాల పై దాడులు నిర్వహించారు. ఎటపాక మండలం గుండువారిగూడెం గ్రామంలో ఐడి అరకు, బెల్లం వాష్‌లకు సంబంధించి కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించి సుమారు 10,000 లీటర్ల వాష్‌ను ధ్వంసం చేసి, తయారీ సామగ్రి, డ్రమ్ములను పోలిసులు స్వాధీనం చేసుకున్నారు. నాటు సారా తయారీ నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, యువతా మత్తు పదార్థాలకు బానిసవద్దన్నారు. గంజాయి రవాణా నిర్వహిస్తే చర్యలు తప్పవన్నారు.

హెచ్‌పి గ్యాస్ వినియోగదారులకు ప్రత్యేక క్యాంపు నిర్వహణ

విశాలాంధ్ర-అనంతగిరి : ప్రభుత్వం ప్రకటించిన ఉచిత మూడు సిలిండర్లు పొందాలంటే హెచ్ పి ఏజెన్సీ వారు ప్రత్యేక క్యాంపు నిర్వహిస్తున్నట్లు మేనేజర్ తెలిపారు. బొర్ర జంక్షన్ లో ఉన్న ప్రియా గ్యాస్ ఏజెన్సీ వారు ప్రత్యేక క్యాంప్యయన్ నిర్వహించి వినియోగంలో లేని కనెక్షన్లను మరల వినియోగంలోకి తీసుకొచ్చేందుకు ఈ క్యాంపియన్ ఉపయోగపడుతుందన్నారు. ప్రభుత్వం ఇస్తున్న ఉచితంగా మూడు సిలిండర్ లు పొందాలంటే గ్యాస్ కనెక్షన్ కచ్చితంగా అప్డేట్ లో ఉండాలని తెలిపారు. అలాగే ఈ శిబిరం ద్వారా పునరుద్ధరించుకోవచ్చని తెలిపారు. మండల కేంద్రమైన అనంతగిరి బొర్రా జంక్షన్ లలో సోమవారం నాడు ఈ శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

జిల్లాస్థాయి అథ్లెటిక్స్‌లో ఏకలవ్య మోడల్ రెసిడెన్స్ స్కూల్ విద్యార్థుల సత్తా

విశాలాంధ్ర-చింతూరు : లక్కవరం ఏకలవ్య విద్యార్థులు ఈనెల 25న ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా, జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ అథ్లెటిక్స్ ఈవెంట్ లో లక్కవరం ఏకలవ్య మోడల్ రెసిడెన్సీ స్కూల్ ఐదుగురు విద్యార్థినిలు తమ సత్తా చాటారు.వీరు అండర్ 17 వయసు విభాగం లో పోటీపడడం జరిగినది. ఎ.అనిత గ్లోరి (లాంగ్ జంప్ మొదటి బహుమతి, 100మీ. రన్నింగ్ సెకండ్, 200మీ సెకండ్) యు. అమృత (400మీ. మొదటి బహుమతి, 800మీ మొదటి బహుమతి) పి.శ్రీవల్లి (100మీ సెకండ్, ట్రిపుల్ జంప్ మొదటి బహుమతి) ఆర్. రమ్యశ్రీ (400మీ. హర్డెస్ మొదటి బహుమతి, 1500మీ రన్నింగ్ మొదటి బహుమతి) ఎ.అను హైజంప్ మొదటి బహుమతి వచ్చిందన్నారు. రాష్ట్ర స్థాయి పోటీలు శ్రీకాకుళం జిల్లాలో తేది నవంబర్ 3, 4 తేదీలలో జరుతాయని అక్కడ జరిగే పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా ఈ యంఆర్ పాఠశాల ప్రిన్సిపల్ సిబ్బంది అభినందించారు.

08

రారఘుడజమ్ములో తెలుగుదేశం సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర-కురుపాం : కురుపాం నియోజకవర్గం, గుమ్మలక్ష్మీపురం మండలం, రాయగడాజమ్ములో మండల పార్టీ అధ్యక్షుడు పాడి సుదర్శనరావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే తోయక జగదీశ్వరీ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టి సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతం చేయాలని, లక్ష్యం సకాలంలో పూర్తి చేయాలని, తెలుగుదేశం పార్టి ప్రతిఒక్క కార్యకర్త కు అండగా ఉంటుందన్నారు. అనంతరం ప్రజా సమస్యలపై వినతులు స్వీకరించారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల విరేష్ చంద్ర దేవ్, నాయకులు కోలా రంజిత్‌కుమార్, కురుపాం మండల కన్వీనర్ కెవి కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ లీకేజీ.. తప్పిన ప్రమాదం

విశాలాంధ్ర-డుంబ్రిగూడ : మండలంలోని కించుమండ పంచాయతీ కేంద్రంలో ఓ దుకాణంలో గ్యాస్ లీకేజీకు గురయ్యింది. ఆ గ్రామానికి చెందిన సంతోష్ అనే దుకాణదారుడు టీస్టాల్ నడుపుకుంటున్నారు. టీ చేసే సమయంలో ఒక్కసారిగా గ్యాస్ బండ నుంచి మంటలు ఎగిసి పడ్డాయి. గ్యాస్ బండ నుంచి మంటలు చెలరేగడంతో పక్కన ఉన్న దుకాణదారులతోపాటు స్థానికులు పరుగులు పెట్టారు. గ్యాస్ లీకేజీతో మంటలను అర్పేక్రమంలో స్థానికులు ప్రయత్నించి నప్పటికి మంటల చెలరేగుతున్నాయి. గ్యాస్ బండ నుండి వస్తున్న మంటలను అదుపు చేసేందుకు ఇసుకను వేయడంతో మంటలు అదుపులోకి వచ్చాయి. ఏమైనాప్పటికీ స్థానికులు మంటలు అదుపుకు ప్రయత్నించడంతో చివరిగా ప్రమాదం తప్పడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

విశ్రాంతి సమయంలో సవర చిత్ర కళలో కలెక్టర్ శ్యాం ప్రసాద్

విశాలాంధ్ర-పార్వతీపురం : కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ సవర చిత్ర కళ నేర్చుకోవడంలో మనసును నిమగ్నం చేశారు. విధుల నిర్వహణలో భాగంగా కొత్త విషయాలను నేర్చుకోవడానికి ఉత్సాహంగా ఉండే శ్యామ్ ప్రసాద్ సవర చిత్రకళపై మనసు మళ్లించారు. ఉద్యోగంలో భాగంగా పార్వతీపురం మన్యంజిల్లాకు జిల్లా కలెక్టర్‌గా బదిలీపై వచ్చి జూలై 7న బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన వెంటనే జిల్లా సంస్కృతి, వారసత్వాన్ని తెలుసుకుని అనేక విషయాల్లో వాటిని అనుసయించుటకు ఆయన ఆసక్తి కనబరుస్తున్నారు. ముఖ్యంగా సుసంపన్నమైన సంస్కృతి, వారసత్వ సంపద ద్వారా జిల్లాను ఒక ప్రత్యేక మార్గంలో ఉంచాలనే యోచనలో ఉన్నారు. స్వచ్ఛ సుందర పార్వతీపురం కాన్సెప్ట్‌ను ఆలోచించి, జిల్లా కేంద్రమైన పార్వతీపురం నుండి ప్రారంభించి సుందరమైన జిల్లాగా మార్చాలని ఆకాక్షిస్తున్నారు. ఈకార్యక్రమంలో పట్టణంలోని పలు ప్రాంతాల్లో ప్రస్తుతం చెత్తకుప్పలుగా కనిపిస్తున్న ప్రదేశాలను శుభ్రపరచడం అచ్చట సవర పెయింట్స్ ఉండేలా చర్యలు చేపడుతున్నారు. గత వారం పాఠశాలల కళలు , క్రాఫ్ట్ ఉపాధ్యాయులతో అవగాహన సదస్సు నిర్వహించారు. స్థలాలను శుభ్రపరచడం, వాటిని అందమైన ప్రదేశాలుగా మార్చడం, మంచి సవర పెయింట్స్ వేసి ఫంక్షన్ హాల్‌గా మార్చి ఉపయోగించు కొనుటకు కార్యాచరణ చేపడుతున్నారు. గిరిజన గ్రామాలలో అధికారిక పర్యటనల సందర్భంగా శ్యామ్ ప్రసాద్ సవర పెయింట్స్‌తో సాంప్రదాయక కనువిందులు చేసే గోడలను గమనించి సవరకళ వైపు ఆకర్షితుడయ్యాడు. కలెక్టర్ దానిపై ఆసక్తి పెంచుకున్నారు. సమాచారం అడిగి తెలుసు కున్నారు. ఐటీడీఏ అధికారులతో ఆరాతీయగా, గుమ్మలక్ష్మీ పురానికి చెందిన గౌతమ్, సీతంపేటకు చెందిన రాజుకు కళలో నైపుణ్యం ఉందని తెలుసుకుని వారితో చర్చించారు. కళను నేర్చుకోవాలనే తన ఆసక్తిని వెల్లడించారు. వారు కొన్ని చిట్కాలు చెప్పడమే కాకుండా, ప్రాక్టీస్ కోసం కొన్ని స్కెచ్ బోర్డులను తయారు చేసి ఇచ్చారు. ఆదివారం, ఇతర రోజులలో విశ్రాంతి సమయం లభ్యమైతే సవర కళ వేయుటకు పెయింట్, కుంచె పట్టుకుంటున్నారు. ఆదివారం తన క్యాంపు కార్యాలయంలో బోర్డుపై కళను అభ్యసిస్తూ కనిపించారు. కళపై జిల్లా కలెక్టర్ ఆసక్తి పట్ల పలువురు ప్రశంసించారు.జిల్లా కలెక్టర్‌ను ఆసక్తిపై ఆరా తీయగా... ఈప్రాంతం గొప్ప సంస్కృతి, వారసత్వ సంపద కలిగి ఉందన్నారు. సవరకళ గిరిజనుల జీవన శైలిని తెలియజేస్తుందని, కళలోని ప్రతి అంశం గిరిజనుల జీవన శైలిని స్పృశిస్తుందని అన్నారు. సుందర పార్వతీపురంలో భాగంగా ఇప్పటికే కలెక్టరేట్‌లో ఆర్ట్ గ్యాలరీని ఏర్పాటు చేసామని, జిల్లాలో పెద్దఎత్తున ప్రోత్సహించుటకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈకళకు గొప్ప సాంస్కృతిక విలువ ఉందని, దానిని భవిష్యత్ తరాలకు సంరక్షించాలని అన్నారు. జిల్లా విశిష్టతను నిలువుకునేందుకు ఈ కళను నేర్చుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. దీంతోపాటు జిల్లాలో పెద్ద ఎత్తున క్రీడాకారులను ప్రోత్సహించేందుకు, తయారు చేసేందుకు సీతానగరం మండలంలోని జోగంపేటలో పట్టు పరిశ్రమ పరిధిలో ఉన్న పది ఎకరాల భూమిని నేరుగా ఆయన పరిశీలించి క్రీడా మైదానానికి వారంరోజుల్లోనే ఉత్తర్వులు అందజేయడం అభినందించదగ్గ విషయం. అన్ని అంశాలలో ఆయన అందరిని కలుపుకొని పోతూ జిల్లా అభివృద్ధికి తనదైన కృషి చేస్తున్నారు. కలెక్టర్ ను కలవాలంటే గతంలో రోజులతరబడి నిరీక్షించవలసివచ్చేదని ,నేడు నిమిషాల అవధిలోనే అపాయింట్మెంట్ ఇచ్చి వారితో ఎక్కువ సమయం మాట్లాడి వారి సమస్యను అడిగి తెలుసుకోవడం గమనార్హం. పార్వతీపురం మన్యం జిల్లాలో ఇటువంటి జిల్లా కలెక్టర్ రావడం జిల్లా అదృష్టమని జిల్లాప్రజలు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉద్యోగులతోపాటు పాత్రికేయులు కూడా అనుకోవడం సర్వత్ర వినిపిస్తుంది.

ప్రోత్సాహక నిధులు 5 కోట్లు రైతులకు ఇవ్వకుండా ఏం చేశారు?

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బోనంగి చిన్నయ్యపడాల్

విశాలాంధ్ర-జిమాడుగుల : 10వేల మంది, కాఫీ రైతులకు ఇవ్వవలసిన ప్రోత్సాహక నిధులు 5.కోట్లు రైతులకు ఇవ్వకుండా ఏం చేశారని, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, బోనంగి చిన్నయ్యపడాల్ అన్నారు. జి మాడుగుల మండల సిపిఎం పార్టీ ఏడవ మహాసభలు గేమ్మెలి పంచాయతీ మహాదేవపురంలో జరిగింది. ముందుగా సిపిఎం పార్టీ జెండా సీనియర్ నాయకులు వనుగు సన్యాసిదొర ఆవిష్కరించడం జరిగింది. ఈ మహాసభ కామ్రేడ్ సీతారాం ఏసురి. చిత్రపటానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బోనంగి చిన్నయ్య పడాల్ పూలమాలవేసి నివాళులు నివాళులర్పించడం జరిగింది. జీనబంధు, పిన్నమ నాయుడుఈ మహాసభకు అధ్యక్షత వహించగా ఈ మహాసభలో పరిశీలకులుగా సిపిఎం పార్టీజిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బోనంగి చిన్నయ్యపడాల్ పాల్గొన్నారు. ఈ మహాసభలో మండల నివేదిక మండల కార్యదర్శి సాగిన ధర్మన్నపడాల్ చదివి వినిపించడం జరిగింది. దీనికి సంబంధించి సభ్యులు చర్చించి భవిష్యత్ కార్యాచరణ రాబోయే మూడు సంవత్సరాలు కాలం పాటు ఈ సమస్యల మీద పోరాటం చేయుటకు ప్రణాళిక సిద్ధం చేసుకోవడం జరిగింది. ఇందులో భాగంగా తక్షణమే పరిష్కరించవలసి నటువంటి సమస్యలు.2022, 2023సంవత్సరంలో, కాఫీ ప్రోసహక నిధులు, 10 వేల మందికాఫీ రైతులకు,ఒక్క ఎకరానికి, రెండు తపాలుగా, 4000, 5000, వేల రూపాయలు ఇవ్వవలసి ఉండగా డైరెక్ట్ గా కాఫీ లబ్ధిదారుల కతలోకివేయవలసిన డబ్బులు, ఐటిడిఏ పీఓఎం చేసాడని ప్రశ్నించారు, ఇప్పుడు 154కోట్లు కాఫీ బోర్డుకు కాఫి రైతులకు ఇవ్వవలసిన డబ్బులు వచ్చిందని, ఆ డబ్బులు ఎప్పుడు ఇస్తారు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే కాఫీ రైతులకు అపెక్స్ కమిటీ ప్రకటించిన ధర పాస్ మెంట్ 285 అరబిక్ చెర్రీ 150 రోబోట్రో చెర్రీ 80 పండు 44 రూపాయలు ప్రకటించింది ఈ ధర రైతులకు ఏమాత్రం గిట్టుబాటు ధర లేదు. కావున పాస్ మెంట్ కు 500 అరబిక్ చెర్రీ 300 రోబోట్రో చెర్రీ 200 రూపాయలు పండు 100 రూపాయలు ధర ప్రకటించాలని, కాఫీ బకాయిలు వెంటనే చెల్లించాలని. ఎన్ ఆర్ .ఈ జీ ఎస్ కూలీలకు 150 రూ 200 రూ ఇస్తున్నారు .చట్ట ప్రకారం 300 రూపాయలు ఇచ్చి గిరిజన ప్రాంతంలో 200 రోజులు పని దకల్పించాలని .ఇటీవల వచ్చిన తుపాను కారణంగానష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి. రైతులు పండించిన పంటలు పసుపు పిప్పళ్ళు అల్లం రాజమ చిక్కుళ్ళు చింతపండు కు.గిట్టుబాటు ధర కల్పించాలి.అలాగే గిట్టుబాటు ధరకు చట్టం తేవాలలి. అలాగే మండలంలో గల సమస్యలు రోడ్డు సమస్య తాగునీరు సాగునీరు పెన్షన్లు రేషన్ కార్డులు ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు తదితర సమస్యలపై రాబోయే ఈ మూడు సంవత్సరాల్లో పైసమస్యల మీద ఉద్యమ కార్యచరణ రూపొందించుకోని ఉద్యమం కొనసాగిస్తామని మండల మహాసభ తీర్మానించుకోవడం జరిగింది. ఈ మహాసభలో మండల నాయకులు జగ్గందొర దీన బంధు, వనుగు సన్యాసిదొర, పలసి సంకయ్య, బాణం ధర్మారావు, వంజారి పిన్నమనాయుడు, సత్తిబాబు, గణపతి మధు ఈశ్వరమ్మ. కొండమ్మ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రహణం మొర్రిపై వైద్య శిబిరం

విశాలాంధ్ర-బెలగాం : పిల్లల్లో పుట్టుక లోపాలైన పెదవి, అంగటి చీలిక (గ్రహణం మొర్రి) సమస్య ఉన్నవారికి ఉచిత శస్త్ర చికిత్స కొరకు పార్వతీపురం జిల్లా ఆసుపత్రి జిల్లా బాలల సత్వర చికిత్స కేంద్రం (డిఈఐసి)లో శనివారం వైద్య శిభిరం నిర్వహించారు. స్మైల్ ట్రైన్ ఫౌండేషన్ విశాఖపట్నం వారి సౌజన్యంతో ఎంజిఎం, సెవెన్ హిల్స్ హాస్పిటల్, విశాఖపట్నంలో వీరికి ఉచితంగా శస్త్రచికిత్సలు చేయడం జరుగుతుందని అర్బిఎస్ కె.జిల్లా సమన్వయకర్త డా. పిఎల్ రఘుకుమార్, డిఈఐసి పిల్లల వైద్య నిపుణులు డా. ఎల్. భరత్ చంద్ర తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ముందస్తుగా ఇచ్చిన సమాచారంతో జిల్లాలో పలు ప్రాంతాల నుండి వైద్య శిబిరానికి ఆయా సమస్యలున్న పిల్లలను వారి తల్లిదండ్రులు తీసుకురావడం జరిగిందని సెవెన్ హిల్స్ పిల్లల వైద్య నిపుణులు డా. గంటా సుమిత్ర, డిఇఐసి వైద్యులు డా. భరత్ చంద్ర పిల్లలకు ఆరోగ్య తనిఖీలు చేపట్టారని తెలిపారు. పెదవి, అంగటి చీలిక మొదలగు పుట్టుక లోపాలున్న పిల్లలకు పరీక్షలు జరిపి శస్త్ర చికిత్సకు ఎంపిక చేశారని, ఈ శిబిరంలో మొత్తం ఏడుగురు పిల్లలను శస్త్ర చికిత్స నిమిత్తం ఎంపిక చేయడం జరిగిందని, వీరికి విశాఖపట్నం సెవెన్ హిల్స్ హాస్పిటల్ లో చికిత్స జరిపి పుట్టుక లోపాలను సరి చేస్తారని అన్నారు. జిల్లాలో మొత్తం 13 మంది పిల్లలు పెదవి, అంగటి చీలిక సమస్యతో ఉండగా వీరిలో ఎనిమిది మందికి గతంలో ఆపరేషన్ చేయడం జరిగిందని, వచ్చే నెల ఇతర పుట్టుక లోపాలున్న పిల్లలకు చికిత్స నిమిత్తం డిఈఐసిలో శిబిరాన్ని నిర్వహిస్తామన్నారు. డిఈఐసిలో పుట్టుక ఎదుగు దల సమస్యలు, వినికిడి, దృష్టి, స్పీచ్ సమస్యలు, మానసిక ఎదుగుదల సరిగ్గా లేని పిల్లలకు ప్రతీ రోజూ థెరపీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆరోగ్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్మోహనరావు మాట్లాడుతూ పిల్లల ఆరోగ్య శ్రేయస్సుకై ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతున్నదనీ, స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు రావడం మంచి తరుణమని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లాలో ముఖ్యంగా మారుమూల గిరిజన ప్రాంతాల్లో ఇటువంటి సమస్యలున్న పిల్లలను వైద్య సిబ్బంది త్వరగా గుర్తించడం వలన పిల్లలకు ఆరోగ్యకరమైన భవిష్యత్ ను అందజేయవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డా. శ్రీధర్, డిఈఐసి వైద్యాధికారి డా. ఎ. లలితదుర్గ, దంత వైద్యులు డా. కె. సౌజన్య, స్మైల్ ట్రైన్ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ ఎస్. మనీషా, ఫిజియోథెరపిస్ట్ డా.ఎద్దు లక్ష్మీనారాయణ, చైల్డ్ సైకాలజిస్ట్ డా. ఉదయకుమార్, సోషల్ వర్కర్ అంజమ్మ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం కాశీపట్నం నూతన శాఖ కార్యదర్శిగా మామిడి కృష్ణ

విశాలాంధ్ర-అనంతగిరి : మండలం కాశీపట్నం పంచాయితీ శాఖ మహాసభలు మండపర్తి గ్రామంలో జెండా ఆవిష్కరణ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. మహాసభ అనంతరం నూతన శాఖ కార్యదర్శి గా మామిడి.కృష్ణ ఎన్నిక గౌరవ అతిథులుగా పాల్గొన్న సిపిఎం పార్టీ నాయకులు జడ్పిటిసి దీసరి గంగరాజు టోకురు సర్పంచ్ కిల్లో మోస్య ఈ సందర్భంగా అనంతగిరి జడ్పిటిసి దీసరి గంగరాజు మాట్లాడుతూ సిపిఎం పార్టీ పోరాట ఫలితంగానే ప్రజాసమస్యలు పరిష్కారం అవుతున్నాయి.ప్రజల సమస్యలు ప్రజలు సమిష్టిగా ఉండి పోరాటం చేయాలని మండపర్తి గ్రామంలో మంచి నీటి సమస్య తీవ్రత వల్ల అంది అందాన్ని సరఫరా జరుగుతోంది.బోరు వేసి కొత్త మంచి నీటి టేంకర్ నిర్మించి సరఫరా చేయాలని, స్మశాన వాటిక కు రోడ్డు నిర్మించాలని గ్రామంలో సిసి రోడ్లు డ్రైనేజీల సమస్యలు పరిష్కారం చేయాలని ఫారెస్ట్ పట్టాలు ఇవ్వాలని హౌసింగ్ బిల్లు చెల్లించాలని అధికారుల సహకారంతో నిధులు మంజూరు చేయించి పరిష్కారం దిశగా కృషి చేస్తానని ప్రజలకు భరోసా ఇవ్వడం జరిగింది నీ ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు మామిడి కృష్ణ కాకర సింగులు పల్లం రాములు ఆదారి సన్యాసి జర్రా గ్రామంలో మహిళలు పాల్గొన్నారు.

అధ్వాన్నంగా మారిన రోడ్డు... అవస్థల్లో వాహనదారులు

విశాలాంధ్ర-దేవీపట్నం : ఆ రోడ్డులో రాకపోకలు సాగించటమంటే వాహనదారులకు ప్రాణశంకటమే. అడుగడుగునా గోతులు వానొస్తే ఎక్కడ గొయ్యో ఎక్కడ రోడ్డో తెలియని పరిస్థితి. రోజు వందల కొలదీ ద్విచక్ర వాహనదారులు పాదచ్చారులు రాకపోకలు సాగించే ఈ రోడ్డులో ఆదమరిస్తే బండికి ప్యాచి ఖాయం. దేవీపట్నం మండలం కమలం పాలెం జంక్షన్ నుంచి శరభవరం వరకు గల ఐదు కిలోమీటర్లు రోడ్డు ను 2006లో బిటి రోడ్డు వేశారు. ఆ తర్వాత ఎటువంటి మరమ్మమ్మత్తులు చేపట్టక రోడ్డు అద్వాన్నంగా మారింది. కమలం పాలెం ఉప్పయ్య పాలెం గ్రామాలకు ప్రధాన రహదారిగా ఉన్న ఈ రోడ్డు ను మరమ్మత్తులు చేపట్టాలని అనేక మార్లు అధికారులకు విన్నవించినా ఫలితం లేక పోయిందని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం మారటంతో పంచాయతీ లకు మహర్దశ వస్తుందని ప్రజలు ఆశ వ్యక్తం చేస్తున్న తరుణంలో ఇప్పటికైనా అధికారులు పట్టించు కోవాలని ఆయా గ్రామాల ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

వీరవెంకట్ సారథ్యంలో జనసేన పార్టీకి జైకొడుతున్న పనసపల్లి గ్రామస్తులు

విశాలాంధ్ర-జీకే వీధి : మండలంలోని ఆర్ వి నగర్ పంచాయతీ పరిధి పనసపల్లి గ్రామస్తులు జనసేన పార్టీలో చేరారు. జనసేన పార్టీ అరకు పాడేరు పార్లమెంటు ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట్ ఆధ్వర్యంలో అరకు పాడేరు పార్లమెంట్ ఇన్చార్జి వంపూర్ గంగులయ్య సమక్షంలో జనసేనపార్టీలో చేరుతున్నట్లు ఆయన తెలిపారు.పనసపల్లి సుమారు 30 కుటుంబాల గ్రామస్తులు ఉన్నామని అభివృద్ధికి ఈ ప్రభుత్వం నమ్మిన అభివృద్ధి చెందమని గత వైసీపీ పార్టీని నమ్ముకుని గెలిపించినప్పటికీ మా గ్రామంలో పాఠశాల భవనం కూడా మంజూరు చేయలేదని, వైసిపి ప్రజాప్రతినిధులు సమస్యలు పరిష్కరిస్తామని ఎన్నో హామీలు ఇచ్చారని వాటిని మరిచారన్నారు. మనసపల్లి గ్రామస్తులు గొర్లెల వీరవెంకట ఆధ్వర్యంలో జనసేన పార్టీ ద్వారానైనా మాకు అభివృద్ధి జరుగుతుందని నమ్మకంతో వీరవెంకట్ మరియు మండల అధ్యక్షుడు కోయం బాలరాజు వారి సారథ్యంలో జనసేన పార్టీలో నడవడానికి సిద్ధంగా ఉన్నామని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గంగాధర్ మరణం పార్టీకి తీరని లోటు

బిజెపి జిల్లా అధ్యక్షుడు పి.రాజారావు

విశాలాంధ్ర-డుంబ్రిగూడ: బిజెపి పార్టీ నీ క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు అహర్నిశలు కృషి చేసిన డి.గంగాధర్ సీనియర్ నాయకులు హఠాత్ మరణం పార్టీకి తీరని లోటునని అల్లూరి జిల్లా బిజెపి అధ్యక్షుడు పి.రాజారావు చెప్పారు. ఇటీవల కాలంలో బిజెపి సీనియర్ నాయకులు, మాజీ వార్డు సభ్యులు డి.గంగాధర్ హఠాత్ మరణం చెందారు. స్వగ్రామమైన కొత్త పాడేరులో కుటుంబ సభ్యులు ఆదివారం పెదకర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాల్గొన్న పి. రాజారావు స్వర్గీయులు గంగాధర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు సభ్యులుగా గెలుపొంది వార్డు ప్రజానీకానికి ఎన్నో సేవలు అందించారని ఆయన చెప్పారు. అలాగే బహుజన జనతా పార్టీ (బిజెపి) బలోపేతానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. కుటుంబానికి తమ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆయన వెంట జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాఘవేంద్ర, వైస్ ప్రెసిడెంట్ ఎస్.వేమన్న బాబు, యువమోర్చా నాయకుడు ఎం. పాత్రుడు తదితరులు పాల్గొన్నారు.

ఐదవ షెడ్యూల్ ప్రాంతాల్లో, నియామకాలు, నిధులు, నీరు ఆదివాసులకే కేటాయించాలి

ఆదివాసీ సంక్షేమ పరిషత్ డిమాండ్

విశాలాంధ్ర-చింతూరు : ఏజెన్సీ ప్రాంతాల్లో నియామకాలు, నిధులు, నీరు తమకే కేటాయించాలని రాష్ట్ర అధ్యక్షులు బంగారు వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం చింతూరులోని సెల్ఫ్ మేనేజ్మెంట్ హాస్టల్లో ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు అరకు, కురపం సభలలో జీవో నెంబర్ 3 ను అమలు చేస్తామని, ఇచ్చిన హామీని నిలబెట్టు కోవాలని అన్నారు.భారత రాజ్యాంగం ఆదివాసులకు కల్పించిన హక్కులను అమలు చేయడంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని అన్నారు. భారత రాజ్యాంగం ఐదో షెడ్యూల్ ప్రాంతాలలో ఆర్టికల్ 244 (1) ,పేరా 4 ప్రకారం ఉద్యోగ నియామకాలు శత శాతం ఆదివాసులకి ఇవ్వాలని ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ టీఎసిఏపి తీర్మానం తేదీ: 18 -06-2020 ప్రకారం ప్రత్యేక ఏజెన్సీ ప్రాంత ఉద్యోగ నియామక చట్టం చేసి ఆదివాసి నిరుద్యోగులకు న్యాయం చేయాలని కోరారులి పీసా చట్టం, 1/70 చట్టం, అమాలు అవుతున్న ప్రాంతాలలో, జీవో నెంబర్ 3కి వ్యతిరేకంగా స్థానిక ఆదివాసులకు రావలసిన ఉద్యోగాలు మైదాన ప్రాంత గిరిజనేరులకు షెడ్యూల్ ప్రాంతాలలో ఉద్యోగాలు ఎలా ఇస్తారని? ప్రశ్నించారు. అలా చేస్తే ఆదివాసులు తమ పిల్లల కోసం ప్రతి గ్రామంలో చైతన్య కార్యక్రమాలు ప్రారంభించి జీఓ 3 అమలు చేసే వరకు పార్టీలకు అతీతంగా గ్రామ గ్రామాన ప్రజలను చైతన్యవంతం చేసే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో సవలం కోటి, సోడే రాజు, కోలా పవన్, కారం వెంకటేశ్వర్లు, కుంజా శ్రీను, పులి వీరయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం తాత్కలిక కమిటీని రాష్ట్ర అధ్యక్షులు బంగారు వెంకటేశ్వర్లు ప్రకటించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పూనెం చిన్న వీరభద్రం, రాష్ట్ర కోశాధికారి దుర్గారెడ్డి, రాష్ట్ర కార్య దర్శులు పులి వీరయ్య, శీలం కృష్ణ, కుంజా శ్రీను, మీడియా ప్రతినిధి కారం వెంకటేశ్వర్లు, మహిళ కార్యదర్శి రవ్వ శాంత లను ఎన్నుకున్నారు.

స్థానిక కార్మికుల సమస్యలను పరిష్కరించాలి : సీఐటీయూ

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం మున్సిపల్ పారిశుద్ధ్య ఇంజనీరింగ్ కార్మికుల స్థానిక సమస్యలను పరిష్కారం చెయ్యాలని కోరుతూ సిఐటియు నాయకులు గొర్లి వెంకటరమణ మున్సిపల్ కార్మికులు కాంట్రాక్టు కార్మికులు కలిసి ఆదివారం మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా గొర్లి వెంకటరమణ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సిఐటియు ఏపి మున్సిపల్ వర్కర్స్ & ఎంప్లాయిస్ యూనియన్ ఏళ్లతరబడి పరిష్కారానికి నోచుకోని స్థానిక సమస్యలపైన చట్టబద్ధమైన సెలవులు, పనిముట్లు, రక్షణ పరికరాలు, డెత్ సిక్, పోస్టులలో బిడ్డలకు ఉద్యోగాలు, సాధారణ, ప్రమాద మరణాలకు ఎక్స్ గ్రేషియా చెల్లింపులు, కార్మికులు ఉమ్మడి రాష్ట్రంలో దీర్ఘకాలికంగా పోరాడి సాధించుకున్న వారాంతపు సెలవులు, క్యాజువల్ లీవులు, జాతీయ సెలవులు సక్రమంగా అమలు కావడం లేదన్నారు. కార్మికుల పైన రోజురోజుకి పనిభారం పెరుగుతుందని దొడ్డిదారిన అధికారులు ప్రజాప్రతినిధుల ఇళ్లల్లో పని చేయించు కోవడం జరుగుతుందని, పాలకులు ఎంతమంది మారినా మున్సిపల్ కార్మికుల జీవితాలు మారడం లేదన్నారు. ఇందులో భాగంగా సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా కార్మికులు ఈనెల 28వ తేదీన మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా, కమిషనర్ కు వినతిపత్రం ఇవ్వడం జరుగుతుందని కార్యక్రమంలో అధికసంఖ్యలో కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సిఐటియు నాయకులు బంకురు సూరిబాబు, ఎన్.శంకర్రావు, ఎన్.మల్లేశ్వరరావు, ఎం.శివ, సిహెచ్ సింహాచలం, విజయ, లక్ష్మణరావు, ఆర్. తిరుపతిరావు, ఈ.కుమార్, తదితరులు పాల్గొన్నారు.

హౌస్ స్ట్రక్చర్ సర్వే సమస్యలపై ఎమ్మెల్యేకి వినతి

విశాలాంధ్ర-కూనవరం : పోలవరం పరిహారానికి సంబంధించి గతంలో సర్వే చేసినటువంటి హౌస్ స్ట్రక్చర్ సర్వేలో కొన్ని పొరపాట్లు జరిగాయని, కొంతమంది లబ్ధిదారుల పేర్లు లిస్టులో ఎంటర్ కాలేదని, పెండింగ్ పనులు పూర్తి చేసి నిర్వాసితుల ఖాతాలో పరిహారం జమ చేయాలని సిపిఐ మండల కార్యదర్శి లంబు శ్రీనివాసరావు, జనసేన వైస్ ఎంపీపీ బండారు సాంబశివరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు సాయిలు రాజేష్, గడ్డిపాటి ప్రసాద్, ఎమ్మెల్యే శిరీష దేవిని కోరారు. ఆదివారం కేడిపేట ఘాట్ రోడ్ లోని చింతలమ్మ తల్లి గుడి వద్ద కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాలని మొక్కిన మొక్కును తీర్చేందుకు గుడికి వెళ్లిన ఎమ్మెల్యే దంపతులను కలిసి శాలువాతో సన్మానించి నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. పూర్తి సమాచారంతో పంచాయతీ కార్యాలయాల్లో హౌస్ స్ట్రక్చర్ సర్వే వివరాలను ప్రజలందరికీ తెలిసేలా పెట్టాలని, అభ్యంతరాలు ఉంటే సేకరించి తక్షణమే పరిష్కరించాలని ఎమ్మెల్యేని కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే ప్రతి లబ్ధిదారుడికి న్యాయం జరుగుతుందని, ఎవరూ ఆందోళన చదవద్దని ఇప్పటికే సంబంధిత అధికారులతో ఈవిషయమై మాట్లాడానని అతి త్వరలోనే లబ్ధిదారుల ఖాతాలో హౌస్ స్ట్రక్చర్ పరిహారం జమవుతుందని హామీ ఇచ్చారు.

21వ అఖిల భారత పశుగణన కార్యక్రమం

విశాలాంధ్ర-అనంతగిరి : అక్టోబర్ 25 నుండి ఫిబ్రవరి 28. 2025 వరకు చేపడుతున్న నేపథ్యంలో బాగంగా మండలంలోని 26 తేదీన నిర్వహించిన ఈ కార్యక్రమంలో అల్లురి జిల్లా అరకు ప్రాంతీయ పశు సంవర్ధక శాఖ ప్రత్యేక అధికారి డా. చంద్రమౌళి నాయక్ పాల్గొని మాట్లాడుతూ వ్యవసాయం ఎంత ముఖ్యమో పశు సంపద కూడా అంతే ముఖ్యం అని, అందుకే పాడి- పంట అని పంటని అన్నారు. పాడి పశువులు, పెంపుడు జంతువులు మన దైనందిన జీవితంలో ఒక భాగం అయ్యాయని తెలిపారు. రాబోయే కాలంలో పశు సంపద ఎంతగా ప్రోత్సహిస్తే మనకు అంత అదనపు ఆదాయం వస్తుందని అన్నారు. దేశం మొత్తం మీద జరుగుతున్న పశు గణన అని, 16 రకాల జంతువులను గణన చేయనున్నామని అన్నారు. గత పశు గణనలో తెలిసిందేమంటే పాడి పశువుల శాతం పెరిగిందని తెలిపారు. ఈ పదు గణన సర్వే పక్కాగా పటిష్టంగా నిర్వహించాలని అన్నారు. సదరు పశు సంపద గణాంకాలతో సమీక్షించుకుని తదనుగుణంగా రాష్ట్ర పశు సంవర్ధక ప్రణాలికలు రూపొందించడానికి ఈ సమాచారం ఎంతగానో ఉపకరిస్తుందని తెలిపారు. నేపథ్యంలో వచ్చే విషయ సేకరణ దారుడికి పశు వుల సమగ్ర సమాచారం అందించి సహకరించాలని, తద్వారా పశు గణన రంగ పథకాల రూపకల్పనలో సమాచారం ఎంతగానో ఉపయోగ పడుతుంది అని తెలిపారు. అనంతరం ఎన్యుమరేషన్ కరదీపికను, వివరాల సేకరణ అనంతరం అతికించే స్టికర్ లను, ఐడీ కార్డులను, పోస్టర్లను, కర పత్రాలను, కిట్ బ్యాగ్ ను సంయుక్తంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి పశు వైద్యాధికారి డా సందీప్, కాశీపట్నం పశువైద్యాధికారి డా. గణేశ్వర రావు , సుంకరమెట్ట పశు వైద్యాధికారి డా. సీనయ్య , జూనియర్ వెటర్నరీ అధికారి సాంబశివరావు పారా వెటర్నరీయన్స్, సచివాలయ పశుసంవర్ధక సహాయకులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి చెకుముకి పోటీల్లో విజయ సాధన విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-కూనవరం : ఆంధ్రప్రదేశ్ జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రంపచోడవరం లోని ముసురుమిల్లి ఆశ్రమ పాఠశాలలో ఆదివారం నిర్వహించిన జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ పరీక్షలలో ప్రభుత్వ పాఠశాల విభాగం నుండి ఎటపాక మండలంలోని జడ్.పి.హెచ్.ఎస్ నెల్లిపాక పాఠశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి జిల్లా స్థాయి విజేతలు నిలవడం జరిగింది. ప్రైవేట్ పాఠశాల విభాగం నుండి కూనవరం మండలంలోని విజయ సాధన విద్యార్థులు మొదటి స్థానం సాధించి నవంబర్ 9, 10వ తేదీలలో విశాఖపట్నం లో రాష్ట్ర స్థాయిలో జరిగే చెకుముకి సైన్స్ సంబరాలు టాలెంట్ పరీక్షలకు సెలెక్ట్ కావడం జరిగింది.ఈ చెకుముకి సైన్స్ టాలెంట్ పరీక్షలలో జిల్లా స్థాయిలో మొదటి స్థానం పొందిన విద్యార్థులకు ముఖ్య అతిథిగా హాజరైన ఏజెన్సీ డిఇఓ వై.మల్లేశ్వరావు చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ బాధ్యులు కె.వి.వి.సత్యనారాయణ, యు.టి.ఎఫ్ జిల్లా అధ్యక్షులు వై.విల్సన్, కన్వీనర్లు విశ్వరాజ్, బొజ్జయ్య పి.కన్నారావు, పైడిమిల్లీ, శ్రీను, అన్నీ మండలాల, జిల్లా ప్రతినిధులు పాల్గొన్నారు.